# 2022-23 Soft and hard skills- career counseling

## ఏవీఎన్ కాలేజీ విద్యార్థులకు సదస్సు

### కెరీర్ గైడెన్స్ & మెంటరింగ్‌పై







(అక్షరశిల్పమ్ ప్రతినిధి - విశాఖపట్నం)

నగరంలో ఏవీఎన్ కళాశాలలో "ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఓషన్ సిటీ" వారు కెరీర్ గైడెన్స్ అండ్ మెంటరింగ్‌పై విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ పి.రవికాంత్ ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు మెంటరింగ్ యొక్క ఆవశ్యకతను, స్టార్ట్ అప్ కంపెనీలను ప్రారంభించడానికి కావలసిన నైపుణ్యాలను వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాద్రి నాయుడు ప్రసంగిస్తూ జీవన నైపుణ్యాలు విద్యార్థుల యొక్క అభివృద్ధిలో ఏ విధంగా దోహదపడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో "ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఓషన్ సిటీ "ప్రెసిడెంట్ ఎస్ రాజకుమారి, సెక్రటరీ భారతి రోహ్రా, ట్రెజరర్ ఎస్ సాయి లక్ష్మి, సభ్యులు స్వర్ణలత, స్వర్ణ బూట్ల, భవ్య, కళాశాల ఫిజిక్స్ విభాగాధిపతి డి.సంతోష్ కుమార్, ఎన్ అనంతలక్ష్మి,ప్రదీప్ కుమార్ తదితరులు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## Conference for students of AVN College

### On Career Guidance & Mentoring







(Aksharashilpam Representative - Visakhapatnam)

"Inner Wheel Club of Ocean City" organized a conference for students on Career Guidance and Mentoring at AVN College in the city. Counseling Psychologist P. Ravikant spoke in this conference and explained the importance of mentoring for the future of students and the skills required to start start-up companies. In the conference, the principal of the college M Simhadri Naidu in his speech explained how life skills contribute to the development of students. "Inner Wheel Club of Ocean City" President S Rajakumari, Secretary Bharti Rohra, Treasurer S Sai Lakshmi, members Swarnalatha, Swarna Bodla, Bhavya, Head of College Physics Department D. Santhosh Kumar, N Anantalakshmi, Pradeep Kumar and many other students participated in the program.

### అందరూ తమ శక్తిని

## నిరూపించుకోవాలి

### మోటివేషనల్ స్పీకర్ రాధాకృష్ణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 28: ప్రతి ఒక్కరూ తమలో ఉన్న శక్తి సామర్థ్యాల్ని నిరూపించుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన 'అన్‌లాకింగ్ యువర్ పొటెన్షియల్' అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రతి మనిషిలోను ప్రతిభ ఉంటుందని, తనలో ఉన్న ప్రతిభను వెలికితీస్తూ పోటీ ప్రపంచంలో ముందుకు రాగలిగినప్పుడే ఆయన గుర్తింపు పొందగలుగుతారన్నారు. లైఫ్ స్కిల్స్ ఇంటర్నేషనల్ ట్రైనర్ సరోజిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో ప్రస్తుతం ఉన్నస్థితి కంటే మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ప్రయత్నం చేయడం అవసరమన్నారు. ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు మాట్లాడుతూ అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులకు వేర్వేరుగా తరగతులు నిర్వహించడం, ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నించడం అభినందనీయమంటూ అతిథులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఇంగ్లిష్ విభాగాధిపతి, ప్రెస్ అండ్ పీఆర్ కో-ఆర్డినేటర్ పైడి రజని, వివిధ విభాగాధిపతులు, స్వరాజ్యలక్ష్మి, యేసయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### Everyone has to

## prove their strength

### Motivational speaker Radhakrishna



Visakhapatnam, New Delhi, November 28: Renowned motivational speaker Radhakrishna believes that everyone should prove their potential. He spoke on the topic 'Unleash Your Potential' organized at AVN College. He said that there is talent in every man and he can get recognition only when he can come forward in the competitive world by bringing out the talent in him. Life Skills International Trainer Sarojini said that it is necessary for everyone to try to reach a higher level than the current status in the society. Principal M. Simhadri Naidu said that it is appreciable for the faculty, staff and students to conduct separate classes and try to bring awareness in everyone and thanked the guests. Vice Principal Krishna Kumari, Head of English Department, Press and PR Coordinator Paidi Rajini, Heads of various departments, Swarajyalakshmi, Yesaiah, Anand and others participated in the meeting.

# ఉద్యోగ అర్హతలపై ఏవీఎన్‌లో శిక్షణా కార్యక్రమం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్, ఫిబ్రవరి 18: ఏవీఎన్ కళాశాలలో శనివారం 'ఎంప్లాయిబిలిటీ స్కిల్స్' అనే అంశంపై సీటీసీ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మధుసూదన్..ఫైనల్ ఇయర్ బీఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అర్హతలు, అనుభవాలు, నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రి నాయుడు, ట్రెనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డి. సంతోష్ కుమార్, ఫ్యాకల్టీ ఎ.శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఉద్యోగం సంపాదించేందుకు కావాల్సిన మెలకువలు, నైపుణ్యం, అర్హతలు అనే అంశాలపై వీరంతా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# AVN training program ో on job qualifications



Visakhapatnam, Newslider, February 18: A training program on 'Employability Skills' was organized at AVN College under the auspices of CTC Foundation. On this occasion, Madhusudan, representative of the organization, gave training to the final year BA, BCom, BSC students on job qualifications, experiences and skills. College Principal M. Simhadri Naidu, Training, Placement Officer D. Santosh Kumar, Faculty A. Shankar and others participated. In the same way, all of them made the students aware of the knowledge, skills and qualifications required to get a job.

